క్లుప్తంగా

భక్తితో సత్ప్రవర్తన



పూజలందుకున్న అమ్మవారు

బషీరాబాద్: భక్తిమార్గంతో మనిషిలో సత్ప్రవర్తన అలవడుతుందని అంబాభవానీమాత పీఠాధిపతి, తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ స్వామిజీ అన్నారు. మంగళవారం దామర్‌చెడ్‌లోని అమ్మవారిని పలువురు భక్తులు దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు పీఠాధిపతి ప్రవచనాలు బోధించారు. అనంతరం అన్నదానం చేశారు.

30నుంచి మలికార్జున స్వామి జాతర

తాండూరు రూరల్: మండల పరిధి గౌతపూర్‌లో ఈ నెల 30వ తేదీ నుంచి జనవరి 1 వరకు శ్రీ మలికార్జునస్వామి జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పత్తి చంద్రయ్య స్వామి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 30న పూజ కార్యక్రమాలు, భజన, 31న గంగస్నానం, సాయంత్రం బోనాల ఊరేగింపు ఉంటుందని వెల్లడించారు. 1న స్వామివారి పల్లకీ సేవతో ఉత్సవం ముగుస్తుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని కోరారు.

కాల్వల పూడికతీత



పూడికతీస్తున్న జేసీబీ

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని పెద్ద చెరువు ఆయకట్టు కింద ఉన్న పొలాల సాగుకు కాల్వల పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. కొన్నేళ్లుగా ఎటువంటి పనులు చేపట్టకపోవడంతో కాల్వలు పూర్తిగా కూడుకు పోయాయి. తద్వారా చెరువు నుంచి సాగునీటిని వదలడానికి ఇబ్బందులు తలెత్తినట్లు సమాచారం. దీంతో ఇటీవల సర్పంచ్ శిరీష ఆధ్వర్యంలో గ్రామస్తులు చెరువు నీటిని వదలడానికి తీర్మానం చేశారు. అందులో భాగంగా మంగళవారం చెరువు కింది కాలువల్లో పూడిక తీత పనులు మొదలు పెట్టారు. మరో వారం రోజుల్లో కాల్వల ద్వారా పంటలకు సాగు అందనుంది.

కేంద్ర పథకాలు వినియోగించుకోవాలి

దౌల్తాబాద్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ వాసు కోరారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మంగళవారం మండల పరిధి ఈర్లపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన కోసం బ్యాంకులు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు అధికారులు వివరించారు. అనంతరం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, బీజేపీ మండల అధ్యక్షుడు సతీశ్, నాయకులు నర్సింహులు తదితరులున్నారు.

చలాన్ల రాయితీని వినియోగించుకోండి

కొడంగల్ రూరల్: ట్రాఫిక్ చలాన్ల రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సీఐ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల్లో భాగంగా జీఓ నంబర్ 659 ప్రకారం వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై రాయితీని ప్రకటించిందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలకు 80శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం, ఫోర్ వీలర్లతో పాటు ట్రక్‌లకు 60శాతం సబ్సిడీ ప్రకటించిందని వెల్లడించారు. ద్విచక్ర వాహనదారులు రూ.వంద ఫైన్‌కు రూ.20 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దత్త జయంతి



జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

నవాబుపేట: మండల పరిధి ఎల్లకొండ సాయిబాబా ఆలయం, మండల కేంద్రంలోని మాణిక్‌ప్రభు ఆలయాల్లో మంగళవారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు బల్వంత్‌రెడ్డి, విజయలక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి.. ఉత్సవసిరి



దుద్యాల కృష్ణగిరి దేవస్థానం

- 30నుంచి బ్రహ్మోత్సవాలు
- వార్షిక వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

బొంరాస్‌పేట: శ్రీ కృష్ణస్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 30 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిరచనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. దుద్యాల శివారులోని కృష్ణగిరిలో వెలిసిన కృష్ణుడికి.. గ్రామంలో ఉన్న వాయుపుత్రుడి ఆలయ నుంచి వేడుకలు ప్రారంభం కానున్నాయి. శనివారం ఉదయం 6గంటలకు సింధూరాభిషేకం, 8.15 గంటలకు జలకుంభాభిషేకం ఊరేగింపు, పల్లకీసేవా, 10.30గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నా అన్నదానం, సాయంత్రం 4.30 గంటలకు సత్సంగసభ, రాత్రి 8.30 నిమిషాలకు వీరాంజనేయ భజనమండలిచే అడుగుల భజన కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఆదివారం ఉదయం 6 గంటలకు స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు పల్లకీసేవ, మధ్యాహ్నం పెరుగు బసంతం, ప్రసాద వితరణ, రాత్రి నాటక ప్రదర్శన, సోమవారం తెల్లవారు జామున 3గంటలకు లంకాదహనం ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఉత్సవాలకు మండల పరిధి నుంచే కాకుండా పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు రానున్నారని, భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాల ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు వారు వెల్లడించారు.



గర్భగుడిలో కొలువైన స్వామివారు

రెండు దశాబ్దాలుగా

ఉమ్మడి బొంరాస్‌పేట మండలం దుద్యాల పెద్ద గ్రామపంచాయతీ. గ్రామశివారు సైతం విస్తీర్ణంలో పెద్దది కావడంతో జాతరలు, పండుగలు పెద్ద ఎత్తున జరుగుతాయి. దుద్యాల, లగచర్ల, గౌరారం గ్రామాల శివారుల మధ్య ఉన్న అటవీ ప్రాంతం కొండరాళ్ల గుట్టపై వెలసిన శ్రీకష్ణుడు దశాబ్దాల నుంచి పూజలందుకుంటున్నారు. ఇదివరకు వేసవి కాలంలో యేటా ప్రత్యేక పూజలు, జాతర జరిగి ప్రాచుర్యంలోకి వచ్చింది.

ఏర్పాట్లు ముమ్మరం



ఏటా డిసెంబరు నెలాఖరున మూడు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశాం. ఏటేటా జరిగే ప్రత్యేక కార్యక్రమాలతో కృష్ణగిరికి ప్రత్యేకతను తెస్తున్నాం. భక్తుల రద్దీ పెరుగుతోంది. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి. – విశ్వనాథం, పూజారీ

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న హరీశ్‌రావు

అనంతగిరి: ప్రభుత్వ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీశ్‌రావు అన్నారు. వికారాబాద్‌లోని ఏబీవీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే చాలా హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వెంటనే పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. దాంతో పాటే విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయాలని, కాస్మొటిక్ చార్జీలు పెంచి, నిధులు విడుదల చేయాలన్నారు. స్వీపర్లను నియమించాలన్నారు. లేని యెడలా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణతో శుభం



గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

కుల్కచర్ల: పవిత్ర పుణ్యక్షేత్రం పాంబండరామలింగేశ్వర స్వామి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడంతో శుభం కలుగుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం మండల పరిధి బండవెల్కిచెర్లగ్రామంలోని పుణ్యక్షేత్రం చుట్టూ గిరిప్రదక్షిణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. రామచంద్రుడు స్వయంగా ప్రతిష్ఠించిన రామలింగేశ్వరస్వామి కొలువైన క్షేత్రం పాంబండ అని తెలిపారు. ఏకశిల పర్వతంపై కొలువుదీరి, ఎంతో మంది భక్తులకు కొంగు బంగారంగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో భక్తులు, హిందూఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గిరిజనులకు న్యాయం

కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ గిరిజన నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా మండల పరిధి హన్మనాయక్ తండాలో పలువురు నాయకులు కుల దైవం గ్రామ దేవతకు సంప్రదాయం ప్రకారం మొక్కులను చెల్లించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడు, గూడు, గుడ్డను అందించి ఆదుకుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాకా దేశ, రాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా నియంతపాలన కొనసాగించాయని ఆరోపించారు.



గ్రామ దేవత సన్నిధిలో గిరజన నాయకులు

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు విఠల్‌నాయక్, రాహుల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శిలా ధ్వజస్తంభ స్థాపనకు..



పూజలు చేస్తున్న చైర్‌పర్సన్ దంపతులు

అనంతగిరి: వికారాబాద్ పట్టణం అయ్యప్ప స్వామి దేవాలయంలో జీర్ణోద్దారం చెందిన ధ్వజస్తంభం స్థానంలో, నూతన శిలా ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల దంపతులు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించండి



బీసీ మేనిఫెస్టో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్ తదితరులు

బీసీ దళపతి, సామాజిక కార్యకర్త డాక్టర్ అశోక్

తాండూరు టౌన్: బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని బీసీ దళపతి, సామాజిక కార్యకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మంగళవారం సామాజిక కార్యకర్త వెల్దండి రఘునందన్ అధ్యక్షతన స్థానికంగా నిర్వహించిన సమావేశంలో బీసీ ఉద్యమాల రూపకర్త సాంబశివరావు రచించిన మేనిఫెస్టో పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అశోక్ మాట్లాడారు. మేమెంతో మాకంత, మీరెంతో మీకంత అనే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ గ్రామపంచాయతీ నుంచి పార్లమెంటు ఎన్నికల వరకు బీసీలకు సీట్లు కేటాయించాలని ప్రభుత్వాలను కోరారు. చట్టసభల్లో సముచిత న్యాయం దక్కాలన్నా, రాజ్యాధికారం దిశలో ముందడుగు వేయాలన్నా, తొలుత దేశ వ్యాప్తంగా బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ హన్మకొండ జిల్లా బీసీసెల్ నాయకులు సంపత్‌కుమార్, నాయకులు సత్యరాజ్, మల్లేశం, దామోదర్, సత్యం, విజయ్‌చంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ఉత్సవంలో పాల్గొన్న జెడ్పీటీసీ నాగిరెడ్డి

దోమ: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత పొందవచ్చని జెడ్పీటీసీ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం దోమ మండలం బుద్లాపూర్ గ్రామ పరిధి చంద్రనాయక్ తండాలో లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, సర్పంచ్ మరోనిబాయి, ఉప సర్పంచ్ తులసిరాం, గొట్లచెల్కతండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, తండా వాసులు శంకర్, లక్ష్మణ్, గొబ్రియా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



పరిగి: వార్షికోత్సవంలో పార్టీ నాయకులు

బ్యాంకుల జాతీయీకరణ కోసం పోరాటం చేసిన పార్టీ: సీపీఐ నేతలు

పరిగి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 99వ వార్షికోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. నిత్యావసర సరకుల ధరలను పెంచి ప్రజలను దోచుకుంటున్నాయని మండిపడ్డారు. కేంద్రం ప్రభుత్వం మతపరమైన సమస్యలను లేవనెత్తుతూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి పీర్‌మహ్మద్, మండల కార్యదర్శి వెంకటేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం

కొడంగల్: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీని స్థాపించి 99 ఏళ్లు దాటిన సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు.



కొడంగల్: మాట్లాడుతున్న రాములు

ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాములు, పార్టీ సీనియర్ నాయకుడు ఇందనూర్ బషీర్ మాట్లాడారు. జాగీర్దార్లు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి, తెలంగాణ బిడ్డలకు రక్షణ కల్పించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని గుర్తుచేశారు. రాజ భరణాల రద్దు కోసం, బ్యాంకుల జాతీయీకరణ కోసం సమరశీల పోరాటాలు చేసినట్లు తెలిపారు. ప్రజా సంఘాలను స్థాపించి వివిధ రంగాల్లో అనేక పోరాటాలు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మహమూద్, శ్యాంసుందర్, రాజు, రహీం, ముస్తఫ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి సేవా సమితి భవనంలో సంఘం అధ్యక్షుడు కొప్పుల మదన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం ఇంజినీరింగ్ చదువుతున్న పేద విద్యార్థినికి రూ.20వేలు, సంఘం తరపున రూ.10వేలు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ రాముడి అక్షింతలు

పెద్దేముల్: అయోధ్య నుంచి వచ్చిన రామ మందిర అక్షింతలను ఇంటింటికీ చేరేలా కృషి చేస్తామని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచార ప్రముఖ్, వక్త రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న రామ జన్మభూమి అంక్షితలను స్థానిక శంభు లింగేశ్వర దేవాలయంలో పూజలు చేయించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులకు అంక్షింతలు పంపిణీ చేశారు. అనంతరం ఆయోధ్య కరసేవకులను శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ హిందూధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో ఈ నెల 31వ తేదీ వరకు భజనలు, పూజలు చేసి ఒకటో తేదీ నుంచి 15 వరకు ఇంటింటికీ స్వామివారి అక్షింతలు అందేలా చూడాలని,



అక్షింతలు, కలశాలతో కరసేవకులు

22న శ్రీ రామచంద్రుడి ప్రాణప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవాన ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆనంద్‌రెడ్డి, అశోక్, రాము, యాదయ్య గౌడ్, బాలు, విద్యాసాగర్, శంకర్, వెంకటయ్య, వీరప్ప, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముధూళితో ఉక్కిరిబిక్కిరి

తాండూరు రూరల్: గౌతపూర్ చెక్‌పోస్ట్ నుంచి కరన్‌కోట్ వెళ్లేమార్గం గోపన్‌పల్లి వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. కంకర తేలి, గుంతలు పడి, దుమ్ముధూళితో వాహనదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కరన్‌కోట్ శివారు ప్రాంతంలో సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీతో పాటు పలు నాపరాతి గనులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం వందల సంఖ్యలో లారీలు తాండూరుకు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే గౌతపూర్ చెక్‌పోస్ట్ నుంచి గొపన్‌పల్లికి సదరు కాంట్రాక్టర్ మట్టిరోడ్డు వేసి వదిలేశారు. దీంతో వాహనాలు వెళ్లేక్రమంలో గాలిలో లేస్తున్న దుమ్ముతో వెనకాల వస్తున్న వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇటు నుంచి



కరన్‌కోట్ రోడ్డులో దుమ్ము

ప్రయాణం చేయలేక గౌతపూర్ నుంచి తాండూరుకు వెళ్తున్నారు. అధికారులు స్పందించి మిగతా రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘన నివాళి..

అనంతగిరి: అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ సతీమణి శైలజ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆమె నివాసంలో మంగళవారం శైలజ చిత్రపటానికి కుటుంబ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, ధారాసింగ్, మాజీ జెడ్పీటీసీ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: శాసనసభ స్పీకర్ జి. ప్రసాద్‌కుమార్ సతీమణి శైలజ తృతీయ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు రవీందర్, శ్రీనివాస్, సర్పంచ్ పాండునాయక్, మాజీ జెడ్పిటీసీ రాములు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బసప్ప, నాయకులు మహ్మద్



అనంతగిరి: నివాళులర్పిస్తున్న ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తదితరులు

బాబాఖాన్, నారాయణరెడ్డి, బుజ్జయ్యగౌడ్, లింగనపల్లి అశోక్, కిరణ్, ఇబ్రాహిం, తిరుపతయ్య, రాజేందర్, క్రిష్టారెడ్డి, రమేశ్ తదితరులు ఉన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: స్పీకర్ భార్య శైలజ వర్ధంతి సందర్భంగా పార్టీ శ్రేణులు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్, నాయకులు మహేందర్‌రెడ్డి, నరేష్, సురేందర్, సిరాజొద్దీన్, మహంత్‌స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మాణయ్య, నర్సింహులు, ప్రతాప్‌రెడ్డి, ఎజాస్ తదితరులు ఉన్నారు.

వైభవంగా మోత్కుపల్లి జాతర

కొడంగల్: కర్నాటక రాష్ట్రం మోత్కుపల్లి క్షేత్రంలో వెలిసిన బలభీమ సేన స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం నుంచి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కోనేరులో స్నానం చేసి మొక్కులు తీర్చుకున్నారు. 27న బుధవారం సాయంత్రం 4 గంటలకు పూల తేరు, గజోత్సవం, సాయంత్రం 7 గంటలకు పుష్కరిణిలో స్వామివారి స్నానం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 28 నుంచి 31 వరకు ప్రత్యేక పూజలు, జనవరి 1న పల్లకి సేవ, ధ్వజా అవరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయి.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవాబుపేట: మండల పరిధి ఎల్లకొండ గ్రామంలో మంగళవారం గురుస్వామి దర్శన్ ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఎమ్మెల్యే కాలె యాదయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకుల గోపాల్, లక్ష్మయ్య, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్నొన్నారు.



పడిపూజలో అయ్యప్ప భక్తులు తదితరులు

వర్క్‌షాప్‌ల నిర్వహణతో నైపుణ్యం



వర్క్‌షాప్‌లో పాల్గొన్న పలు కళాశాలల విద్యార్థులు

కేఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ

మొయినాబాద్ రూరల్: వర్క్‌షాప్‌ల నిర్వహణతో విద్యార్థులు ఎంతో నైపుణ్యం పెంపొందుతారని కేఎల్ డీమ్డ్‌టూబీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ సమీపంలో అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను కేఫ్ కోమెరిన్ ట్రస్ట్ భాగస్వామ్యంతో కేఎల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్క్‌షాప్‌లో పండితులు, విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు వారి అనుభవాలు, అభివృద్ధికి దోహదపడే అంశాలు వివరిస్తారని పేర్కొన్నారు. అవి విద్యార్థుల అభివృద్ధికి, కృత్రిమ మేధస్సు పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. డాక్టర్ ఏ.రామకృష్ణ, డాక్టర్ మహ్మద్ ఓబైద్, డాక్టర్ ఆలీసోరాయి అజర్, యూనైటెడ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టర్ ప్రాదాన్ ఫెరాజ్, ప్రొఫెసర్ డాక్టర్ ఇప్పు సల్క్ క్రిస్టల్ నాథన్, ప్రొఫెసర్ సుకెన్డే, డాక్టర్ రామకృష్ణ, క్యాంపెస్ కన్వీనర్ సుబాగోరా తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకే యజ్ఞం

కొందుర్గు: సమాజ శ్రేయస్సుకే యజ్ఞం చేస్తారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్‌లో వారం రోజులుగా కొసాగుతున్న 108 యజ్ఞకుండాత్మక గాయత్రీ మహాయజ్ఞానికి మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన పూర్వీకులు సమాజ హితం కోసం యజ్ఞాలు, యాగాలు చేసేవారని గుర్తు చేశారు. చరిత్రలో కూడా ఈ విషయం గురించి పలువురు వివరించారు. కార్యక్రమంలో వేదగిరి సంస్థాపకాచార్య మర్రి కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ మండల కమిటీ నాయకుడు



యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

కావలి రాజు, శ్యామ్‌సుందర్ రెడ్డి, చంద్రశేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.